



# బాధ ద్వారా పిలువబడెను

**మిలో-ఫిజి**

నా పేరు మిలో, నేను దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలోని అందమైన సమోవా దీవుల నుండి వచ్చాను. సమస్యలతో, వేదనలతో సతమతమయ్యే కుటుంబములో నేను పెరిగాను. తరచుగా ప్రేమ కనబడని ఇంట్లో పెరగడం నాకు అంత సులభం కాదు. నా తండ్రి మద్యపాన వ్యసనంతో పోరాడుచున్నాడు. మరియు చాలా సార్లు, చిన్న అభిప్రాయభేదాలు కలిగి అవి హింసతో ముగిసేవి. ఆయన నా తల్లిని చిన్న చిన్న విషయాలకు కూడా ఎలా బాధపెట్టేవాడో నాకు గుర్తుంది. నేను మరియు నా తోబుట్టువులు భయంతో నిండిన గందరగోళ వాతావరణంలో పెరిగాము. అది కష్టం మాత్రమే కాదు అది కృంగదీసింది.

నేను పెద్దయ్యాక, నేను తరచుగా దేవుణ్ణి లోతైన ప్రశ్నలు అడుగుతూనే ఉన్నాను. "నాకు ఏదైనా భవిష్యత్తు ఉన్నదా ? నా పట్ల దేవునికి ఒక ఉద్దేశ్యం ఉందా?" ఆయన మాటలు నేను వినడానికి మరియు, అనుసరించడానికి సిద్ధంగా ఉన్నానని దేవునికి చెబుతూనే ఉన్నాను. నేను ప్రార్థించాను, ఏడ్చాను మరియు సమాధానాల కోసం వేడుకున్నాను. కానీ దేవుడు మౌనంగా ఉన్నట్లు అనిపించింది. నాకు కోపం వచ్చింది. మరియు నా జీవితంలో జరుగుతున్న ప్రతిదానికీ దేవుడే కారణమని ఆయనను నిందించడం ప్రారంభించాను.

అయినప్పటికీ, ఏదో నన్ను ఆయనకు సమీపముగా ఉండునట్లు చేస్తుంది. నేను బుధవారం బైబిలు అధ్యయనాలకు హాజరు కావడం మరియు సబ్బాతు దినాలలో చర్చికి వెళ్లడం ప్రారంభించాను. ఇంటి పరిస్థితులవలన, నా తల్లి ఒక శిలమాదిరిగా మారింది. ఆమె తన బాధను అనుభవిస్తున్నప్పటికీ, దృఢంగా ఉండి, సరియైనది చేయుమని ఎల్లప్పుడూ నన్ను ప్రోత్సహిస్తూఉండేది. నేను చిన్నప్పుడు చర్చి కాంపులకు గాని, లేదా చర్చి కార్యకలాపాలకు హాజరు కావడానికి గాని, ఆమె నన్ను అనుమతించలేదు, కానీ ఇప్పుడు ఊహించనిది జరిగింది.

2024లో సమోవాలో జరుగనైయున్న యూత్ కాం(గెస్ గురించి తెలుసుకున్నప్పుడు, ఆమె నాతో "యూత్ కాం(గెస్ కు నువ్వు వెళ్ళాలి" అని చెప్పింది. నేను ఆశ్చర్యపోయాను. ఈ యూత్ కాం(గెస్ నా జీవితాన్ని మారుస్తుందని అది నన్ను మంచి వ్యక్తిగా మారుస్తుందని ఆమె నాకు చెప్పింది. ఆమె మాటలు నా హృదయాన్ని తాకాయి మరియు ఆమె పట్ల నాకు ఉన్న బలమైన గౌరవం చేత , యూత్ కాం(గెస్‌కు నా పేరును నమోదు చేసుకోవాలని నిర్ణయించుకున్నాను.

యూత్ కాం(గెస్ (ప్రారంభమయ్యే ముందు, నేను మరలా మళ్ళీ (ప్రార్థన చెయ్యడం (ప్రారంభించాను. ఈసారి, నేను దేవుడిని ఒక గుర్తు కోసం అడిగాను. ఆయన నిజంగా నన్ను పిలుస్తున్నాడో లేదో తెలుసుకోవాలి. ఒక సెషన్లో, "ఒక సంవత్సరం మిషన్ సేవ చేయుట కొరకు ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావాలనుకుంటున్నారా?" అని (ప్రజెంటర్ అడిగాడు. ఆ సమయంలో, నా హృదయంలో ఏదో శక్తివంతమైన అనుభూతి నాకు కలిగింది. ఆ అనుభూతిని దేవుడు కలిగించాడని నాకు తెలుసు. చివరికి ఆయన నాతో మాట్లాడుతున్నాడు. నేను మిషన్ సేవ చేయుటకు అంగీకరించాను. అన్ని సంవత్సరాల నిశ్శబ్దం దేవుడు నన్ను తిరస్కరించలేదని, ఆయన నన్ను తన సేవ కొరకు సిద్ధం చేసినట్లు నేను (గ్రహించాను.

కానీ (ప్రతిదీ కలిసి వచ్చినట్లు అనిపించింది, కానీ ఊహించని విషాదం మా కుటుంబములో సంభవించింది. నేను మిషన్ పరిచర్య (ట్రైనింగ్ కోసం ఫుల్టన్ కాలేజీకి (ప్రయాణించబోయే ముందు, నా సోదరుడు మరణించాడు. మేము ఇద్దరమూ 16 సంవత్సరాలు కలిసి గడిపాము, మరియు అకస్మాత్తుగా అతను వెళ్ళిపోయాడు. నా హృదయంలోకి నేరుగా కత్తి దూసుకెళ్లినట్లు అనిపించింది. నేను నలిగిపోయాను. నేను ఆశ కోల్పోయాను. నేను అతని కోసం ఏమీ చేయలేక పోయినందున నేను విఫలమయ్యానని నాకు అనిపించింది. నేను పూర్తిగా పనికిరానివాడిని అనిపించింది.

అప్పుడే నా తల్లి మళ్ళీ నా దగ్గరకు వచ్చింది. తన బాధలో కూడా, దేవుడు నా జీవితంపై ఉంచిన పిలుపును ఆమె నాకు గుర్తు చేసింది. ఆమె మాటలు నాకు మళ్ళీ బలాన్నిచ్చాయి. నేను నన్ను నేను మోయలేనప్పుడు

పరిశుద్ధాత్మ దేవుడు నన్ను బలపరచి, నాలో పనిచేస్తూ, నన్ను నడిపిస్తూ, నన్ను పైకి లేపుతున్నట్లు నేను అనుభూతి చెందాను.

ఇప్పుడు, బాధాకరమైన లేదా అనిశ్చితమైన పరిస్థితుల ద్వారా వెళుతున్న ఎవరితోనైనా నేను ఇలా చెప్పాలనుకుంటున్నాను, “మీ ప్రయత్నాన్ని విడిచిపెట్టవద్దు. మీరు నిరాశతో కృంగిపోయి, దారి తప్పి ఉండాలని అపవాది కోరుకుంటున్నాడు. కానీ దేవుడు ఇప్పటికీ నిశ్శబ్దంలో కూడా పనిచేస్తున్నాడు. ఆయన మిమ్మల్ని గొప్ప సేవ కొరకు సిద్ధం చేస్తున్నాడు. ప్రార్థిస్తూ ఉండండి, నమ్ముతూ ఉండండి మరియు దేవుని మాటలు వింటూ ఉండండి. దేవుని పిలుపు మీరు ఆశించినప్పుడు రాకపోవచ్చు, కానీ అది వచ్చినప్పుడు, మీకు తెలుస్తుంది. మరియు మీరు ఆయనకు “అవును” అని చెప్పినందుకు ఎప్పటికీ చింతించరు.”

“నీతి నిమిత్తము హింసించబడువారు ధన్యులు. పరలోక రాజ్యము వారిది” అని యేసు క్రీస్తు ఒకసారి చెప్పారు. (మత్తయి 5:10). ఆ వాగ్దానాన్ని విడిచిపెట్టకుండా పట్టుకోండి. దేవుడు తన ప్రజలను జాగ్రత్తగా చూసుకుంటాడు.

2013 మొదటి త్రిమాసం లో పదమూడవ సబ్బాతు కానుకలలో కొంత భాగం దక్షిణ పసిఫిక్ దీవులకు 15,000 బైబిళ్లు మరియు స్టడీ గైడ్ లు అందించడంలో సహాయపడింది, తద్వారా మిలో వంటి వ్యక్తులు యేసు గురించి మరింత తెలుసుకోవచ్చు. ఈ త్రిమాసంలో మీరు సమర్పించు పదమూడవ సబ్బాతు కానుకలను బట్టి మీకు ధన్యవాదాలు, ఇది సోలమన్ దీవులు మరియు వనువాటులోని పిల్లల ఆరోగ్య ప్రాజెక్టులకు మద్దతు ఇస్తుంది.

మికా తుయిమాకు, మిలో ఎథానీ ఫేవై ద్వారా చెప్పబడిన సాక్ష్యము